76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv APTEL 14598

రాజధాని వార్తలు

Voice of Voiceless

అమరావతి 20-7-2018 శుక్రవారం సంపుటి : 1 సంచిక 1 'రాజధాని వార్తలు' తెలుగు దిన పత్రిక రూ. 2.00 పేజీలు 4

వివరాలు2లో...

ట్రంప్-పుతిన్ చర్చలతో ఒరిగిందేమిటి ?

వివరాలు3లో...

సువర్ణాక్షరాల చరిత్ర

వివరాలు4లో...

వానొచ్చెనంటే..!

వివరాలు4లో...

శ్రీదేవికి జాహ్నవి నివాళి

మోడీ X చంద్రబాబు

రాజధాని వార్తలు, అమరావతి : తెలుగుదేశం ఎంపీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం శుక్రవారం లోక్‌సభలో చర్చకు రానుండగా ఆపార్టీ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. అప్పటి కాంగ్రెస్ కుచ్చితంగా ప్రవర్తించి 2014లో అప్రజాస్వామికంగా ఎలా విభజించిందీ.. ఆపై ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రత్యేక హోదా పేరుతో నాలుగేళ్లుగా ఎలా మోసగించిందో దేశ ప్రజలకు తెలిసే విధంగా మాట్లాడాలని తెలుగుదేశం ఎంపీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఎంపీలంతా సమయాన్ని సద్వినియోగం చేసుకొని వ్యూహాత్మకంగా ముందుకెళ్లాలని గురువారం నిర్వహించిన సమీక్షాసమావేశంలో సూచించారు. ఈ విషయంపై సభ్యులు కనీసం 15 నిముషాలు మాట్లాడాలని చివరలో సమయం తీసుకొని తమ అభిప్రాయాన్ని ప్రధాని మోడీకి ఖచ్చితంగా తెలిపాలని ఆదేశించారు. దీనికి ముందే బీజేపీయేతర పార్టీలన్నిటితో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన



అన్యాయంపై సవివరంగా ప్రస్తావించి వారి మద్దతును కూడగట్టాలన్నారు. రాజధాని నిర్మాణం, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న కడప ఉక్కు,విశాఖ రైల్వే డివిజన్, ఉత్తరాంధ్రకు నిధులు, పోలవరం నిర్మాణం వంటి అనేక అంశాలపై సవివరంగా చర్చచేపట్టాలని కోరారు. అవిశ్వాస తీర్మానానికి ఇప్పటికే ఢిల్లీలోని ఆప్, తమిళనాడు స్టాలిన్ ఆధ్వర్యంలోని డీఎంకే, పశ్చిమబెంగాల్ తృణమూల్ కాంగ్రెస్, మద్దతు నివ్వగా, మరిన్ని పార్టీల మద్దతు కోసం పరిశ్రమించాలని

అవిశ్వాస తీర్మానంతో బీజేపీపై టీడీపీ వ్యూహాత్మక దాడి

చంద్రబాబు కోరారు. లోక్‌సభలో కనీసం ఏడుగంటలపాటు అవిశ్వాస తీర్మానంపై చర్చ నిర్వహించాలని ఎంపీలు భావిస్తున్నారు. మిగతా పార్టీల ఎంపీల మద్దతుతో కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచాలని సీఎం కోరారు. పునర్విభజన చట్టంలో పేర్కొన్న అన్ని అంశాలపై సభ్యులంతా విధిగా పట్టు కలిగి ఉండాలని ఆయన కోరారు. విభజన సమయంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ లోక్‌సభలో ఇచ్చిన హామీలు, అది నెరవేరుస్తామన్న బీజేపీ ప్రభుత్వంపై ఎలా దాడిచేయాలన్నది పార్టీ ఎంపీలతో చర్చించారు.

గల్లా జయదేవ్‌కు అవకాశం

లోక్‌సభలో టిడిపి అవిశ్వాస తీర్మానం నోటీసుపై స్పీకర్ సుమిత్రా

- మిగతా 2 లో

నవ్యాంధ్ర నిర్మాణంలో భాగస్వాములమవుతాం..

వటవృక్షం క్రింద చిన్న మొక్క కూడా మొలవదు.అలాగే ఎన్నో ఏళ్లుగా పాతుకుపోయినా కార్పోరేట్ వార్తపత్రికల నీడన చిన్న పత్రికలు బ్రతికి బట్టకట్టడం అత్యంత దుర్లభం.అయినప్పటికీ ప్రజాప్రయోజనాలే లక్ష్యంగా నాలుగేళ్లుగా అనేక కష్టనష్టాల కోర్చి 'రాజధాని వార్తలు' వార పత్రికను నడుపుతున్నాం.

అయితే కాలంతో పోటీపడాలని, ఎప్పటి వార్తలు అప్పుడే అందించాలన్న ధృడ నిశ్చయంతో వార పత్రికను దినపత్రికగా మీ ముందు ఉంచుతున్నాం. విలువలతో కూడిన జర్నలిజాన్ని ..నిబద్ధత కలిగిన వార్తలను మీ ముందుకు తెస్తామని వాగ్దానం చేస్తున్నాము. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధితో పాటు, వారి సాధక బాధలు మీ ముందుకు తెస్తాం... ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నవ్యాంధ్రప్రదేశ్ రూపకల్పనలో భాగస్వాములవుతామని హామీ ఇస్తున్నాం...

మీ

ఎడిటర్

మహారాష్ట్ర పాల ఉత్పత్తిదారుల సమ్మె ఉధృతం

పూనే : మహారాష్ట్రలో జరుగుతున్న పాల ఉత్పత్తిదారుల ఆందోళన గురువారానికి మూడో రోజుకు చేరుకుంది. తమ ఆందోళన మరింత ఉధృతం చేయాలని, పాల సరఫరాలను నిలిపివేయాలని, రవాణా నుస్తంభింపచేయాలని 'స్వాభిమాని షేట్కారి సంఘటన్' నిర్ణయించింది. దీంతో పాల సరఫరాలకు అంతరాయం కలిగింది. పాలు సేకరణ కూడా తగ్గిందని డెయిరీలు ప్రకటించాయి. కాగా పట్టణ ప్రాంతాల్లో సమ్మె ప్రభావం ప్రజలను వెతలకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో పరిస్థితిని చక్కబరిచేందుకు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ నాగపూర్‌లో 15 డెయిరీలతో సమావేశం ఏర్పాటు చేశారు.

పాల ఉత్పత్తిదారులకు లీటరుకు రు.5 చొప్పున సబ్సిడీ ఇవ్వాలని కోరుతూ సోమవారం నుండి ఆందోళన ప్రారంభించారు. 'రవాణా ను స్తంభి పచేసేందుకు పశువులను హైవేలపైకి తీసుకురండి అంటూ సంఘటన అధ్యక్షుడు రాజు శెట్టి ఆందోళన ఉధృతికి పిలుపిచ్చారు.

విజయవాడ సీపీగా

ద్వారకా తిరుమల రావు బాధ్యతల స్వీకరణ

రాజధాని ప్రతినిధి, విజయవాడ : నగర పోలీస్ కమిషర్‌గా ద్వారకా తిరుమలరావు గురువారం బాధ్యతలను స్వీకరించారు. సిటీలో ఎటువంటి సవాళ్లనైనా స్వీకరిస్తామని నగరంలో ప్రాధాన్య అంశాలపై దృష్టి పెడతామని, ఆర్థిక నేరాలు, సైబర్ క్రైమ్‌పై దృష్టి సారించినున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పిస్తామని, జనరల్ క్రైమ్‌ను కూడా అరికట్టడానికి కృషి చేస్తానన్నారు. రాజధాని నగరంలో వీఐపీల తాకిడి పెరుగుతోందని, తద్వారా ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని అన్నారు. మహిళలు, పిల్లల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు. మహిళా మిత్రలను మరింత మలోపేతం చేస్తామని, నగర ప్రజల్లో భద్రతా భావం పెంచుతామని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పిన ఆయన ప్రజలనుంచి సలహాలు తీసుకుంటామని అన్నారు. బాధ్యతలను స్వీకరించడానికి ముందు కమీషనర్ ద్వారకా తిరుమల రావు ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ సిబ్బంది ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఆ తరువాత మల్లికార్జున స్వామిని దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ.. బాధ్యతలు చేపట్టే ముందు అమ్మవారి ఆశీర్వాదం కోసం వచ్చానని అన్నారు. నగరంలో ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో సమర్ధవంతంగా పని చేసే శక్తి ఇవ్వాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు.

సృజనాత్మకంగా ఆలోచించండి : నారా లోకేష్

రాజధాని వార్తలు, అమరావతి : విద్యార్థులు సృజనాత్మకమైన ఆలోచనా విధానాలను మెరుగుపరచుకుని ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ రూపకర్తలుగా ఎదగాలని ఆంధ్రప్రదేశ్ ఐటీ, పంచాయతిరాజ్, గ్రామిణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయం, ఏపీ-అమరావతిలో ఏర్పాటైన రెండు రోజుల 'ఇంజినీరింగ్ విద్యలో సమూల సంస్కరణలు' అనే సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రానున్న కాలంలో ప్రపంచ ఐటీ, వర్తక, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో యువత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రపంచ దేశాల్లో 50 ఏళ్ళ వయస్సు పైబడిన జనాభా అధికంగా ఉంటే, మన దేశంలో మాత్రమే 25 ఏళ్ళ వయస్సుగల జనాభా అత్యధికంగా ఉందని ఆయన చెబుతూ, రానున్న కాలంలో ప్రపంచ ఉద్యోగాల్లో భారతీయుల సంఖ్య 35 శాతం మేర ఉంటుందని చెప్పారు. ఇప్పటికే ప్రపంచంలోని అగ్రగామి ఐటి సంస్థల్లో మన తెలుగువాళ్ళు అధిక సంఖ్యలో ఉండటం సంతోషంగా ఉందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఐటి రంగ సేవలను ప్రొత్సహించడంతోపాటు ఆ రంగానికి అవసరమైన నిపుణులను సమకూర్చడానికి ఆంధ్రప్రదేశ్ వృత్తి నైపుణ్యత సంస్థ ఏర్పాటు చేసి, దాని ద్వారా యువతకు శిక్షణ కార్యక్రమాలను చేపట్టిందని ఆయన

- మిగతా 2 లో

ఏడీబీఉపాధ్యక్షులు ఝూంగ్‌తో సీఎస్ భేటీ

రాజధాని వార్తలు, అమరావతి : విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్ (విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్)(విసిఐసి)ప్రాజెక్టు ప్రగతిపై చర్చించేందుకు ఆసియా అభివృద్ధి బ్యాంకు ఉపాధ్యక్షులు వెన్కాయ్ ఝూంగ్ గురువారం అమరావతి సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు సంబంధించిన పురోగతిపై వారు చర్చించారు. ముఖ్యంగా ఆసియా అభివృద్ధి బ్యాంకు విశాఖ-చెన్నై పారిశ్రామిక నడవా ఏర్పాటుకు రూ.5,544 కోట్ల ఋణ సహాయం అందిస్తోంది. ఈకారిడార్ ఏర్పాటులో భాగంగా విశాఖపట్నం, మచిలీపట్నం,దొనకొండ,శ్రీకాళహస్తి-ఏర్పేడుల్లో నాలుగు పారిశ్రామిక క్లస్టర్ ప్రాంతాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించారు. దీనిలో భాగంగా మొదటి దశ కింద విశాఖపట్నం, శ్రీకాళగహస్తి-ఏర్పేడుల్లో పారిశ్రామిక ప్రాంతాలు, ఇండస్ట్రియల్ క్లస్టర్స్ ఏర్పాటుకు అవసరమైన మౌళికి సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇప్పటికే సుమారు రూ.537 కోట్లను ఎడిబి విడుదల చేయగా విద్యుత్,నీటిసరఫరా తదితర మౌళిక సదుపాయాలను కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు వివరించారు.

ఈసందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ మాట్లాడుతూ విశాఖపట్నం- చెన్నై పారిశ్రామిక నడవా

- మిగతా 2 లో

అర్ధరాత్రి అసభ్య నృత్యాలు!

హోటల్‌పై పోలీసుల దాడి,యాంకర్ల అరెస్టు

సంఘటనా స్థలంలో పెద్ద ఎత్తున మద్యం, కండోమ్ ప్యాకెట్లు

రాజధాని ప్రతినిధి, విజయవాడ : నగరంలోని భవానీపురంలో ఉన్న ఆలీవ్ ట్రీ హోటల్‌పై బుధవారం అర్ధరాత్రి పోలీసులు దాడి చేశారు. మహిళలతో అసభ్య నృత్యాలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో పోలీసులు రైడ్ చేసి.. ఐదుగురు మహిళలు, 50మంది పురుషులను అదుపులోకి తీసుకున్నారు. అధికార పార్టీకి చెందిన ఓ నేత ముఖ్య అనుచరుడిఆధ్వర్యంలో హోటల్‌లో ఈ పార్టీ జరిగినట్టు తెలుస్తోంది. హైదరాబాద్‌కు చెందిన కొందరు ప్రైవేట్ ఈవెంట్ యాంకర్లను తీసుకువచ్చి అసభ్య నృత్యాలు నిర్వహించారని సమాచారం. పోలీసుల దాడిలో మరో ఐదుగురు యాంకర్లని తప్పించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో పట్టుబడిన వారిలో 10 మందిని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు, 15 మందిని భవానీపురం

- మిగతా 2 లో

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
విజయవాడ	31	26
విశాఖపట్నం	30	26
తిరుపతి	34	25

స్వచ్ఛమైన నీలిరంగు నీళ్లు కృష్ణా బ్యారేజి నుంచి ప్రవహిస్తుంటే కింద ఇసుక కనిపించేది. నీళ్లలో ఆడుతున్న మీనాలు కనువిందు చేసేవి.ఇదంతా ఒకప్పటి సంగతి... ఎడారిలా మారిన కృష్ణానదిలో వరదనీరు పోటెతిత్తే ఆశేష ప్రజలు ఆనందంగా తిలకించడం సువిశేషం...

అమరావతి వెల్ఫేర్ కౌన్సిల్ ఆధ్వర్యంలో

'ప్రజారాజధాని అమరావతి' ప్రచురణ

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు, అత్యంత ఆధునిక సౌకర్యాలతో ప్రపంచంలోని అత్యున్నత 21వ శతాబ్ధి నగరాల సరసన నిలిచేవిధంగా అత్యద్భుతమైన ప్రజా రాజధానిని నిర్మించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పూనుకున్నారు.

ఒక రాష్ట్రానికి ఆధునిక హంగులతో ప్రణాళికాబద్ధంగా నూతన రాజధానిని నిర్మించుకోవడం గొప్ప అవకాశం. రాష్ట్ర పరిపాలనా భవనాలతోపాటు నదుల అనుసంధానం, బహుళార్ధ సాధక ప్రాజెక్టులతో ప్రపంచ స్థాయి నగరంగా ఆధునిక అమరావతిని పచ్చదనం, జలకళతో తీర్చిదిద్దాలన్న ఆకాంక్షతో ఆంధ్ర ప్రజలు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ, సుస్థిరమైన అభివృద్ధి, నీటి లభ్యత, అన్ని ప్రాంతాలకు రాకపోకలకు అవకాశం, సమీపంలో పట్టణ ప్రదేశం రక్షణ, భద్రతాపరమైన అంశాలు, చారిత్రక ప్రాధాన్యత,ఇంకా అనేక ప్రమాణాల అనుగుణంగా గుంటూరు-విజయవాడ మధ్య రాజధాని నిర్మాణం జరగనున్నది. పాలకుల, ప్రజల మనోభీష్టాలను గౌరవిస్తూ అమరావతి వెల్ఫేర్ కౌన్సిల్ రాజధాని ఎలా 'ప్రజారాజధాని అమరావతి' కాబోతుందో తెలియజేశేందుకు ఓ పుస్తక రూపాన్ని మీ ముందుంచనున్నది. ఈ పుస్తకం ప్రచురణలో ఆసక్తి కలిగి, భాగస్వాములు కావాల్సినవారు సంప్రదించండి

ఫోన్ : 9440662699, 7036521002

ఇ-ప్రగతితో ఒకే వేదికపై 34 శాఖల సేవలు

ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్

రాజధాని వార్తలు, అమరావతి : ఈ-ప్రగతిలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ విజయవాడలో వివరించారు. ప్రజలకు మేలైన పరిపాలన అందించేందుకు 34 శాఖల సేవలు ఒకే వేదిక పైకి తీసుకొచ్చామని తెలిపారు. ఇ- ప్రగతి ప్రజల సేవలకు ముందు వరుసలో ఉండే ఒక కార్యక్రమమని.. కనిపించే ప్రభుత్వ సేవలు, కనిపించని ప్రభుత్వం విధానంలో మెరుగైన పౌర సేవలు అందించగలుగుతామని వివరించారు. ఈ- ప్రగతి పథంలో ఆధార్ సంఖ్య వినియోగం అత్యంత ప్రామాణికంగా నిలవనుందని తెలిపారు. కేవలం ప్రభుత్వ పౌర సేవలతో కాకుండా ఇతర సేవలకు కూడా దీన్ని వేదికగా రూపకల్పన చేశామన్నారు. యువతకు మెరుగైన అవకాశాలు అందించి పారిశ్రామిక వేత్తలుగా రూపుదిద్దేలా తీర్చిదిద్దుతామన్నారు. చాలామంది వారి డ్రైవింగ్ లైసెన్స్ గడువు ముగిసినా ఎలా రెన్యూవల్ చేసుకోవాలో తెలియక ఆసక్తి చూపరని.. అలాంటి సేవలు అందించగలిగితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ఆగస్టు నెలలో నిరుద్యోగ యువతకు చేయూతను అందించే నిరుద్యోగ భృతి కార్యక్రమం అమల్లోకి వస్తుందని.. దీనికోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపడుతున్నట్లు లోకేశ్ వెల్లడించారు.

హెచ్1బీ వీసా.. మరింత కఠినతరం

భారతీయ ఐటీ సంస్థలు, ఉద్యోగులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం

వాషింగ్టన్ : హెచ్-1బీ వీసాదారులకు మరింత కష్టంకాలం వచ్చింది. అమెరికా పౌర, వలస సేవల విభాగం(యూఎస్ఐఎస్) ఇటీవల నిబంధనలను మరింత కఠినతరం చేసింది. హెచ్-1బీ వీసా దరఖాస్తులను ఆమోదించేందుకు కఠిన వైఖరి చూపుతోంది. అమెరికాలో పనిచేసేందుకు అనుమతి కోరుతూ విదేశీయులు చేస్తున్న హెచ్-1బీ దరఖాస్తులు బాగా ఎక్కువగా ఉండడంతో కఠినంగా ప్రవర్తిస్తోంది. కొత్త పాలసీ ప్రకారం వీసాల ఆమోదానికి, హెచ్-1బీ వీసా పొడిగింపు కోసం చేసుకున్న దరఖాస్తుల్లో ఏదైనా తప్పులు, లోపాలు ఉంటే ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే తిరస్కరించే అధికారం ఉంది. యూఎస్ఐఎస్‌కు దరఖాస్తు సక్రమంగా ఉందని అనిపిస్తేనే ఆమోదిస్తుంది. ఎందుకు దరఖాస్తు తిరస్కరించారో కూడా చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో మాదిరిగా నోటిఫికేషన్ పంపాల్సిన అవసరం కూడా లేదు. ఈ కొత్త పాలసీ సెప్టెంబరు 11 నుంచి అమలులోకి రానుంది. దీంతో హెచ్-1బీ వీసాదారులకు మరింత కష్టాలు ఎదురుకానున్నాయి. హెచ్-1బీ వీసా పొడిగింపు కోసం చేసుకున్న దరఖాస్తు తిరస్కరణకు గురైతే సదరు వ్యక్తులు దేశం విడిచి వెళ్లాల్సి ఉంటుంది. ఒకవేళ దరఖాస్తు దారులు తమ అప్లికేషన్‌లో ఎలాంటి లోపాలు లేకున్నా తిరస్కరణకు గురైనట్లు భావిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు. అమెరికా కొత్త నిబంధనల ప్రభావం భారతీయ ఐటీ ఉద్యోగులు, దేశీయ ఐటీ కంపెనీలపై తీవ్రంగా పడే అవకాశం ఉంది.

మోడీ X చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

మహాజన్ రేపు చర్చను చేపట్టనుండగా...ఎంపి జయదేవ్‌తో చర్చను ప్రారంభించాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. తర్వాత వచ్చే అవకాశాన్ని రామ్మోహన్ నాయుడు, కేశినేని నాని కొనసాగించాలని పార్టీ ఎంపి లకు ఆయన సూచించారు. కాగా బాహుబలికి వచ్చిన కలెక్షన్ల కన్నా అమరాతికి కేంద్రం ఇచ్చిన నిధులు తక్కువగా ఉన్నాయని గతంలో లోక్‌సభలో గల్లా వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

సృజనాత్మకంగా ఆలోచించండి

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ప్రపంచంలోని అత్యుత్తమ ఐటి సంస్థలను మన రాష్ట్రానికి ఆహ్వానించడంతోపాటు వారికి అవసరమైన మౌలిక వనరులను కూడా ప్రభుత్వం కల్పిస్తోందని లోకేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఐటి సేవలను వినియోగించడంతో పరిపాలనపరమైన సేవలు ప్రజలకు చేరువవుతున్నాయని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగంలో కూడా ఐటి సేవలతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు ఆయన చెబుతూ, గత ఏడాది వర్షపాతం 14 శాతం తక్కువగా ఉన్నప్పటికీ వ్యవసాయ రంగంలో 24 శాతం వృద్ధిని సాధించినట్లు ఆయన తెలిపారు. రాజధాని పరిధిలో నిర్మాణంలో ఉన్న ఏడు ప్రధాన రహదారులు డిసెంబరు నాటికి పూర్తి అవుతాయని , రాజధాని అమరావతిని తీర్చిదిద్దడానికి జరుగుతున్న కృషిలో ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయం అందిస్తున్న సహకారాన్ని ఆయన ప్రశంసిస్తూ, రాజధాని పరిధిలో ఒక అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన విశ్వవిద్యాలయం విస్తరించడం ఆనందదాయకమని ఆయన ప్రశంసించారు. ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయం వ్యవస్థాపక ఛాన్సలర్ డాక్టర్ టి ఆర్ పారివేందర్ మాట్లాడుతూ, ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించాలన్న లక్ష్యంతో ఆధునిక మౌలిక వసతులను తమ సంస్థ విద్యార్థులకు అందిస్తోందని అన్నారు. పరిశోధనలతో కూడిన విద్యను అందించడం తమ విశ్వవిద్యాలయం ప్రత్యేకతగా ఆయన పేర్కొంటూ, ఆంధ్రప్రదేశ్‌కు రానున్న కాలంలో ఎస్ ఆర్ ఎం ఒక చిరునామాగా రూపొందుతుందని అన్నారు. విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ డాక్టర్ పి సత్యనారాయణన్, ప్రొ-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. నారాయణరావు, ఆంధ్రప్రదేశ్ వృత్తి శిక్షణ అభివృద్ధి సంస్థ ప్రత్యేక కార్యదర్శి ఘంటా సుబ్బారావు, ఐయూసీఈఈ సంస్థ అధిపతి కృష్ణ వేదుల, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ డి గుణశేఖరన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంజినీరింగ్ విద్యలో సమూల సంస్కరణలు అన్న సదస్సుపై నిర్వాహకులు రూపొందించిన పుస్తకాన్ని నారా లోకేష్ ఆవిష్కరించారు.

ట్రంప్-పుతిన్ చర్చలతో ఒరిగిందేమిటి ?

ఫిన్లాండ్ రాజధాని హెల్సింకీ లో జూలై 16న ట్రంప్-పుతిన్‌లు కలవటం శుభ సూచికమే కానీ, దీంతో ప్రస్తుత ప్రపంచ ప్రజల సమస్యలు, దేశాల మధ్య గల ఉద్రిక్తతలు ఏ మాత్రం తగ్గే సూచనలు కనబడడం లేదు. ఐన ప్పటికీ దేశాల మధ్య ఉద్రిక్తతలు బలహీనపడటానికి ఇటువంటి కలయి కలు కొంతవరకైనా తోడ్పడతాయనడం లో సందేహం లేదు. అంతర్జాతీయ సదస్సుల నేపథ్యంలో ట్రంప్-పుతిన్‌లు అనేక సార్లు కలుసుకొన్నప్పటికీ, ఇరువురు నాలుగు గోడల మధ్య సమావేశమై గంటలపాటు చర్చించు కోవడం ఇదే ప్రథమం. అవకాశం కల్పించిన ఫిన్లాండ్ దేశం అభినంద ్నీయం. హెల్సింకీలో అమెరికా- రష్యా నేతలు కలవడం మొదటి సారి కాదు. ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో 1975లో గెరాల్డ్ ఫోర్డ్- బ్రెజ్నెవ్‌లు, 1990లో జార్జ్ హెచ్‌డబ్ల్యు బుష్- గోర్బచెవ్‌లు, 1997లో బిల్‌క్లింటిన్- బోరిస్ ఎల్సిన్‌లు హెల్సింకీలో కలుసు కున్నారు. అయితే ఈ విషయంలో ట్రంప్ సొంత నేలపై డెమోక్రాట్ల నిరసనలను ఎదుర్కొంటున్నాడు. ట్రంప్ నెగ్గటానికి, హిల్లరీ క్లింటన్ ఓటమికి రష్యా సైబర్ దాడులు చేసిందని, రష్యా తప్పుడు ప్రచారాల వలనే హిల్లరీ క్లింటన్ ఓడిపోయిందని ప్రచారం చేస్తూ, రష్యాపై ఆంక్షలు విధించమని ఒత్తిడి చేస్తోంది. విలేకరుల సమావేశంలో పుతిన్‌కు క్లీన్ చిట్ ఇచ్చి సొంత ఎఫ్‌డీఐ వంటి ఇంటిలిజెన్స్ సంస్థలను ట్రంప్ విమర్శించాడు. ప్రపంచ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టకుండా కేవలం 2016 ఎన్నికలపైనే చర్చ జరపటం రెండు అగ్రదేశాలు ప్రజలను వంచన చేయటమే. భూతాపానికి, కర్బన్ వాయువుల పెరుగుదలకు, పర్యావరణ వినాశనానికి కారణమవుతున్న కార్పొరేట్ సంస్థల గురించి గానీ, గాలికాలుష్యం, అడవుల నరికివేత, త్రాగునీరు లభ్యత , కాలుష్యమవుతున్న నదులు, వాగులు, సముద్రాల గురించి గానీ ట్రంప్ మాట్లాడలేదు. ఏకపక్షంగా 2015 పారిస్ పర్యావరణ ఒప్పందం నుండి ట్రంప్ ఎందుకు వెనుకకు వచ్చాడో మీడియా అడగక పోవడం గర్హనీయం. ఈ భూగోళాన్ని అనేక రెట్లు నాశనం చేసి విధ్వంసం చేయగల అణ్వాయుధాలు అమెరికా-రష్యాల దగ్గర ఉన్నాయి. వీటి నిర్మూలన అంశం చర్చకు రాలేదు. ప్రపంచం లోని 17 వేల అణ్వాయధాల్లో 16 వేలు ఇరువురి దేశాల దగ్గరే ఉన్నాయి. కనుక రానున్న చర్చలలో నైనా పై విషయాలెన్నో స్ఫురణకు రావాలి. ఒప్పందాలు జరపాలి. చిత్తశుద్ధితో వీటిని అమలు చేయాలి. అప్పుడే ఇటువంటి శిఖరాగ్ర సమావేశాల్ని ప్రజలు స్వాగతిస్తారు, హర్షిస్తారు.

- ఖాన్

రష్యా అధ్యక్షుడి విమానం

ప్రపంచంలో అమెరికా తర్వాత అతిపెద్ద దేశం రష్యానే.. ఆయుధాలు మిలట్రీ రక్షణ విషయంలో అమెరికాతో నువ్వా నేనా అన్నట్టు పోటీపడుతుంది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అయితే అమెరికా రష్యాలు కత్తులు నూరుకున్నాయి. కానీ రష్యా కు మిత్రదేశాలు దూరమవడం.. ఆ తర్వాత కొన్ని ఒడిదొడుకులతో వెనుకబడిపోయింది. అయితే రష్యాను ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలిస్తూ అధ్యక్షుడు పుతిన్ తిరుగులేని నాయ కుడిగా ఎదిగారు. ఆయన రక్షణకు ఎంతో ప్రాధాన్యం ఇస్తారని తాజాగా కొన్ని నిజాలు బయటపడ్డాయి.

రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇటీవలే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ను కలిశాడు. ఈ టూర్ గురించి ప్రపంచ వ్యాప్తంగా అంతటా ఆసక్తి నెలకొంది. ఇద్దరు అగ్ర దేశాధినేతల సమావేశం కావడంతో మీడియా మొత్తం ఫోకస్ చేసింది. ఈ నేపథ్యంలోనే పుతిన్ విమానంకు సంబంధించిన పలు ఫోటోలు విడుదల య్యాయి. అందులో రక్షణ సౌకర్యాలు చూసి అందరూ నోరెళ్లబెట్టారు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పుతిన్ విమానం సంగతులపైనే చర్చ నడుస్తోంది.

పుతిన్ ప్రయాణిస్తున్న విమానం ఖరీదు 3534 కోట్ల రూపాయలు. సాధారణ విమానం మాదిరిగా కనిపించినా అందులో అత్యాధునిక టెక్నాలజీ ఉంది. ఊహించని పరిస్థితులు ఎదురైతే ఈ విమానం నుంచి మిలట్రీకి ఆదేశాలు వెళతాయి. అడ్వాన్స్‌డ్ కమ్యూనికేషన్స్ సిస్టం ఆఫీసు బెడ్ రూం జిమ్ హాల్ వంటి అత్యాధునిక సదుపాయా లున్నాయి. ఈ విమానం గంటకు 901 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. తాజాగా విడుదలైన విమానం లోపలి ఫొటోలు చూసి రష్యా అధ్యక్షుడి విలాసవంతమైన జీవితం గురించి అందరూ చర్చించుకుంటున్నారు.

ఇలాగైతే తిరోగమనమే

- శ్రమశక్తిలో తగ్గుతున్న భాగస్వామ్యం
- భారత్‌కు పలు అంతర్జాతీయ నివేదికల్లో హెచ్చరిక

న్యూఢిల్లీ : ఘనకీర్తి గల భారత్‌లో మహిళలు, బాలికల రక్షణ పట్ల ఇక్కడి ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ తీసుకోవడంలేదని పలు ప్రపంచ నివేదికల్లో వెల్లడి కావడం ఆందోళన కలిగిస్తోంది. ఓ వైపు పాఠశాలలు, కళాశాలల్లో బాలికల సంఖ్య పెరుగుతున్నా శ్రమశక్తిలో మహిళల భాగస్వామ్యం 27 శాతానికే పరిమితమైందని ఇండియా స్పెండ్ నివేదిక తాజాగా వెల్లడించింది. భారత్ ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం అతి తక్కువగా ఉన్నట్టు మెక్‌కిన్సే అధ్యయనంలో వెల్లడైంది. మన జీడీపీలో మహిళల వాటా 17 శాతమేనని ఆ నివేదిక తెలిపింది. ప్రపంచ సగటు 37 శాతం కన్నా అది చాలా తక్కువ. శ్రమశక్తిలో పురుషులు, మహిళల మధ్య అంతరాన్ని తొలగించుకోవాలని ఆ నివేదిక సూచించింది. విద్య, ఉద్యోగాల్లో వివక్ష సంగతి అలా ఉంటే కనీసం వారికి గౌరవప్రదమైన జీవితమైనా మన సమా.ంలో లభిస్తుందా అన్నదే ప్రశ్న. ఐదేళ్లలోపు చిన్నారులపై లైంగిక దాడులు జరుగుతున్నట్టు దేశంలోని ఏదో ఒకచోట నుంచి ప్రతిరోజూ వార్తలు వస్తున్నాయి. థామ్సన్ రాయిటర్స్ ఫౌండేషన్ ఇటీవల విడుదల చేసిన నివేదికలో మహిళల రక్షణలో ఇండియాకు ప్రపంచంలోనే అట్టడుగు స్థానం దక్కింది. అంటే మమిళలపై లైంగిక దాడులు అత్యధికంగా జరుగుతున్న దేశంలో రికార్డులకెక్కింది. ఆడ శిశువుల్ని పిండదశలోనే హతమారుస్తున్న ఘటనలూ ఇక్కడే అధికంగా ఉన్నాయి. దాంతో, మహిళల జనాభా ఏటేటా తగ్గుతూ వస్తోంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రతిపాదన దశాబ్దాలుగా పార్లమెంట్ సాక్షిగా అటకెక్కి కూర్చుంది. ఆర్థిక సాధికారతతోనే మహిళలకు సమాజంలో గౌరవం పెరుగుతుందనడంలో సందేహం లేదు. కానీ, ఆ దిశగా అడుగులు వేసేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు చొరవ చూపడంలేదు. మహిళలు, బాలికల పట్ల వివక్ష అనేది సమాజంలో విడిగా లేదు. కుటుంబం నుంచే అది మొదలవుతుంది. ఇంట్లో మగ పిల్లలకున్న ప్రాధాన్యత ఆడపిల్లలకుండదు. సమాజంలోకి వెళ్లే లైంగిక వేధింపులు, దాడులు, సేవ్ ద చిల్డ్రన్స్ సంస్థ వరల్డ్ ఆఫ్ ఇండియాస్ గర్ల్స్ పేరుతో ఇచ్చిన నివేదిక ప్రకారం దేవంలోని బాలికల్లో సగం మంది తమకు బహిరంగ ప్రదేశాల్లో రక్షణ లేదని ఆందోళన చెందుతున్నారు. తమ భయాల గురించి ఇంట్లో చెబితే అసలు బయటకే రానివ్వరని తమలోతామే కుమిలిపోతున్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన తల్లిదండ్రులు తొందరగా పెళ్ళిళ్లు చేసి చేతులు దులి పేసుకునేందుకే మొగ్గు చూపుతున్నట్టు నివేదిక వెల్లడించింది. దేశంలోని సగభాగమైన మహిళలు, బాలికలకు రక్షణ లేనపుడు, బహిరంగ ప్రదేశాల్లోకి వచ్చేందుకే భయపడుతున్న పరిస్థితుల్లో అనుహ్య ఆర్థిక రేట్ దిశగా దూసుకుపోతున్నామనడం అర్థరహితమే అవుతుంది. ఆర్థిక కార్యకలాపాల్లో సగభాగం భాగస్వామ్యం తగినంత లేనపుడు అనూహ్య ఫలితాలు ఎలా సాధ్యమవుతాయి.? మహిళల రక్షణ పట్ల ప్రభుత్వాలు చిత్తశుద్ధితో చర్యలు చేపడ్తే తప్ప, వారికి ఆర్థిక సాధికారత కల్పిస్తే తప్ప దేశ వృద్ధిరేట్‌లో అనూహ్య మార్పులేమీ సాధ్యం కాదని ప్రపంచ నివేదికల్లో స్పష్టమైంది. విద్య, ఉద్యోగాల్లో వారికి తగిన భాగస్వామ్యం దక్కినపుడే దేశం అనుకున్నరీతిలో అభివృద్ధి సాధిస్తుందని అంతర్జాతీయ నివేదికలు తేల్చి చెప్పాయి.

బాలికలకు చదువులేక వేలకోట్లలో నష్టం

వాషింగ్టన్ : బాలికలకు విద్య అందించకపోవడం, వారి పాఠశాల విద్యకు ఉన్న అడ్డంకుల కారణంగా ప్రపంచ దేశాలకు ఏటా 15 నుంచి 30 ట్రిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతోందని ప్రపంచ బ్యాంక్ నివేదికలో వెల్లడించింది. అల్పాదాయ దేశాల్లో నివసించే బాలికల్లో మూడింట రెండొంతుల కంటే తక్కువ మంది బాలికలు ప్రాథమిక విద్యను , అలాగే ముగ్గురు బాలికల్లో ఒకరు మాత్రమే లోయర్ సెకండరీ విద్యను పూర్తి చేసినట్లు బ్యాంకు వెల్లడించింది. ప్రపంచ బ్యాంకు 'మిస్డ్ అపర్చునిటీస్: ది హై కాస్ట్ ఆఫ్ నాట్ ఎడ్యూకేటింగ్ గర్ల్స్' పేరుతో ఈ నివేదికను వెల్లడించింది. 'మహిళలకు యుక్త వయసులో యూనివర్సల్ సెకండరీ విద్య(12 సంవత్సరాల పాఠశాల విద్య) అందకపోవడం వల్ల హ్యూమన్ కాపిటల్ వెల్త్‌లో తీవ్ర నష్టం వాటిల్లుతుంది. దాని వల్ల ప్రపంచ దేశాలకు 15 నుంచి 30 ట్రిలియన్ డాలర్ల నష్టం ఏర్పడుతోంది' అని నివేదిక వివరించింది. సెకండరీ విద్యాభ్యాసం చేసిన వారు ఉపాధి వైపు మొగ్గు చూపుతున్నారు. వారు సంపాదించే మొత్తం విద్యాభ్యాసానికి దూరమైన వారు సంపాదించే దానికంటే రెండింతలు ఉంటుంది' అని తెలిపింది. 'విద్య అట్టడగు వర్గాల వారికి చేరకపోవడంతో 130 మిలియన్ల బాలికలు ఇంజనీర్లు, జర్నలిస్టులు, సీఈఓలు కాలేకపోతున్నారు. దానివల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ట్రిలియన్ డాలర్లను కోల్పోతుంది' అని నోబెల్ బహుమతి గ్రహీత మలాలా యూసఫ్ జాయ్ వెల్లడించారు. ఆమె మలాలా ఫండ్ కు సహవ్యవస్థాపకురాలు. జూలై 12, 2013న మలాలా16వ పుట్టినరోజు సందర్భంగా విద్య అందరికి అందుబాటులోకి రావాలి అని యూఎస్‌లో పిలుపునిచ్చారు. అప్పటి నుంచి ఈ రోజును మలాలా డేగా యూఎస్ నిర్వహిస్తోంది. 'మంచి సమాజాన్ని నిర్మించాలని నాయకులు భావిస్తే వారు బాలికల సెకండరీ విద్యమీద పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఉంది. వారిని ప్రోత్సహించే విషయంలో ఇంకా ఆలస్యం చేయకూడదని ఈ నివేదిక వెల్లడిస్తోంది' అని ఆమె పేర్కొంది. 6 నుంచి 17 సంవత్సరాల మధ్య వయస్కులైనా 132 మిలియన్ల మంది బాలికలు పాఠశాలలో విద్యను అభ్యసించడం లేదని ఆ నివేదిక తెలిపింది. 'లింగ వివక్ష కూడా ఇంత పెద్ద మొత్తాన్ని కోల్పోవడానికి కారణమవుతుంది. విజయం సాధించడానికి ఇద్దరికి సమాన అవకాశాలు కల్పించాలి.ఇది అందరికి మంచిది' అని ప్రపంచ బ్యాంకు సీఈవో వెల్లడించారు. మహిళా విద్య సంతానోత్పత్తి, జనాభా పెరుగుదల మీద ప్రభావాన్ని చూపిస్తోంది. బాల్య వివాహాలు సంఖ్య తగ్గడానికి ఇది దోహదపడుతోందని నివేదిక తెలిపింది.

ఏడీబీ ఉపాధ్యక్షులు ఝూంగ్‌తో సీఎస్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు వీలుగా ఏడీబీ పూర్తి సహాయ సహకారాలను సకాలంలో అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈవీసీఐసీ అభివృద్ధి చేసేందుకు గుర్తించిన నాలుగు ఇండస్ట్రియల్ క్లస్టర్లలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని ఆయా పనులు శరవేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్టు సిఎస్ స్పష్టం చేశారు. ఆసియా అభివృద్ధి బ్యాంకు ఉపాధ్యక్షులు వెన్కాయ్ ఝూంగ్ మాట్లాడుతూ విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్లో పనుల పురోగతిని స్వయంగా తెలుసుకొని అధికారులుతో సమీక్షించేందుకు రెండు రోజుల పర్యటనలో భాగంగా తమ బృందం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు చెన్నైలో కూడా పర్యటించామన్నారు. తెలిపారు. త్వరితగతిన విసిఐసి ఏర్పాటుకు వీలుగా ఎడిబి తరుపున అన్ని విధాలా తగిన తోడ్పాటును అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఆయన సిఎస్ కు వివరించారు. ఈభేటీలో రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్య రాజ్,పరిశ్రమల శాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్,1ఎడిబి కంట్రీ డెరెక్టర్ కెనిచి యొకయామా, ఎడిబి ఇతర ప్రతినిధులు చెన్ చెన్,అఖిర మాట్స్ కునాగ, పుష్కర్ శ్రీవాస్తవ, కవితా అయ్యంగార్,రాజేశ్ కుమార్ డెల్ తో పాటు రాష్ట్ర పరిశ్రమల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పీఠాధిపతి హౌస్ అరెస్ట్..

శైవ క్షేత్రంలో తీవ్ర ఉద్రిక్తత

రాజధాని వార్తలు, అమరావతి : శైవక్షేత్ర పీఠాధీపతి శివస్వామిని మరో సారి పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హిందూ సంస్థలపై జరుగుతున్న దాడులకు నిరసనగా గురువారం తెలుగు రాష్ట్రాల్లో జాతీయ రహదారుల దిగ్బంధానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసలు శివస్వామిని హౌజ్ అరెస్ట్ చేశారు. శైవక్షేత్రం చుట్టూ భారీగా పోలీసు బలగాలు మోహరించాయి. ఈ నేపథ్యంలో పోలీసులకు భక్తులకు మధ్య వాగ్వివాదం జరిగింది. శివస్వామిని ఎందుకు హౌజ్ అరెస్ట్ చేసి వేధిస్తున్నారని భక్తులు పోలీసులను నిలదీశారు.

శివస్వామి మాట్లాడుతూ.. నాలుగేళ్లుగా సీఎం చంద్రబాబు ప్రభుత్వం తనను మానసికంగా వేధిస్తోందని తెలిపారు. క్షేత్రంలో పోలీసుల్ని చూసి భక్తులు భయపడుతున్నారని, నోటీసులు ఇవ్వకుండా తనను ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. హిందుత్వంపై దాడి చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చేబుతారని విమర్శించారు. కాగా ఈ నెలలో శివస్వామిని హౌజ్ అరెస్ట్ చేయడం ఇది రెండోసారి. హిందులపై కత్తి మహేశ్ చేసిన వాఖ్యల పట్ల చర్యలు తీసుకోవాలంటూ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇవ్వడానికి యత్నించిన శివస్వామిని ఈ నెల 16న హౌజ్ అరెస్ట్ చేశారు.

వర్షాకాలం విద్యార్థుల వెతలు

పట్టు తప్పిందా ఒళ్లంతా బురదయమం

అడుగు చూసి చూసి వేసినా.. మోకాలిలోతు బురదే..

పాలకుల నిర్లక్ష్యానికి బాలల అగచాట్లు

అర్ధరాత్రి అసభ్య నృత్యాలు!



(మొదటిపేజీ తరువాయి)

పీఎస్‌కు, 10 మందిని ఇబ్రహీంపట్నం పీఎస్‌కు, మరో పదిమందిని గవర్నర్‌పేట పీఎస్‌కు తరలించారు. ఐదుగురు యువతులను వాసవ్య మహిళా మండలికి అప్పగించారు. పట్టుబడిన యువతులు హైదరాబాద్, భీమవరం, విహయవాడకు చెందిన వారిగా గుర్తించారు. అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడి కుటుంబ సభ్యుడు కూడా ఈ పార్టీలో పాల్గొన్నాడని, అయితే, పోలీసుల రైడ్ నుంచి అతన్ని తప్పించారని తెలుస్తోంది. పార్టీ జరుగుతున్న ప్రాంతంలో పెద్ద ఎత్తున మద్యం, కండోమ్ ప్యాకెట్లు లభ్యమయ్యాయి. ప్రతినెలా ఇదే తరహాలో నగరంలో పార్టీలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

నగరంలో తొలి ముజ్రా పార్టీ కేసు!

అమ్మాయిల అసభ్య నృత్యాల నేపథ్యంలో నగరంలో మొదటిసారి ముజ్రా పార్టీ కేసును పోలీసులు నమోదు చేశారు. ఈ ముజ్రా పార్టీకి సంబంధించి 53 మందిని అరెస్ట్ చేశామని జాయింట్ సీపీ రానా తెలిపారు. హోటల్ నిర్వాహకులపైనా కేసు పెట్టామని చెప్పారు. ఒక్కో వ్యక్తి నుంచి రూ. 5 వేల నుంచి 10 వేల చొప్పున రూ. 5 లక్షల వరకు నిర్వాహకులు ఈ పార్టీ కోసం వసూలు చేశారని తెలిపారు. పోలీసుల దాడిలో దొరికిన ఐదుగురు అమ్మాయిలను వాసవ్య మహిళా మండలి సంరక్షణలో పెట్టామని చెప్పారు.

సువర్ణాక్షరాల చరిత్ర

గెలుపు, ఓటమి రెండు పదాలు మూడక్షరాలే..అయితే ఎంచుకున్న వ్యక్తి మానసిక పరిణితి బట్టి వాటిలో ఒకటి సొంతం అవుతుంది. పేదరికం, వెనకబాటుతనం, అసహాయం కష్టించే మనస్థత్వం ముందు తలవంచాల్సిందే.. దేశంలో ఒక్క క్రికెట్‌కు తప్ప దేనికీ స్థానం , అవకాశాలు లేకపోయినా, ఎన్నడూ ఎరగని బంగారు పథకాన్ని దేశానికి అందించింది హిమదాస్. ఫిన్లాండులో జరిగిన 400 మీటర్ల పరుగుపందెంలో ప్రపంచ ఐఏఏఎఫ్ అండర్ 20 మహిళల పోటీల్లో భారత చరిత్రను సువర్ణాక్షరాలతో లిఖించింది.

ఆమె

ఆమె తండ్రి ఒక సాధారణ రైతు. నలుగురు పిల్లల్లో చిన్నది. బరువు బాధ్యతలు మాత్రం ఎక్కువే. పేదరికం చేతికి నోటికి ఎప్పుడూ పరీక్ష పెడుతుండేది. అసోంలోని ఏపుగా పెరిగిన వరిచేల మధ్య తక్కువ రకం బూట్లతో ఎప్పుడూ పరుగెడుతుండేది. ముందుగా ఫుట్‌బాల్‌పై మక్కువ చూపినా ఆపై పరుగుమీదకు తన దృష్టిని మరల్చింది. ప్రపంచ స్థాయిలో మొదటిస్థానంలో విజయం సాధించిన ఆమె జాతీయ గీతం పాడుతుండగా ఆనందంతో ఆమె కళ్లవెంబడి ఉబికివచ్చిన నీటిని చూసి చలించిపోయానని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. ఆమె విజయం దేశంలోని 125 కోట్లభారతీయులకు స్ఫూర్తి నిస్తుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. 51.46 నిముషాల్లో ఆమె 400 మీటర్ల పరుగును పూర్తిచేసి భారత కీర్తిని అంబరవీధుల్లో ఎగురవేసింది.

ప్రపంచం అంతటా ఆమె విజయంతో ఆనందం పొందుతుంటే.. ఎలాంటి నేపథ్యం నుంచి వచ్చి ఇంత ఎత్తుకు ఎదిగింది అని తెలుసుకోకుండా, దేశానికి పసిడి తెచ్చిందన్న ఆనందంలో తనమునకవలవ్వాల్సిన భారతీయులు మాత్రం ఆమె కులం ఏమిటి అని గూగుల్‌లో శోధిస్తున్నారు. దీనిపై స్పందించిన ఒక విదేశీయుడు ఇప్పటికీ కులం వెతకడమంటే ఇంతకన్నా విచారకరమైన విషయం లేదన్నాడు. పదే పదే గూగుల్‌లో ఇదే విషయంపై ఆరా తీస్తుండటంతో గూగుల్ సిబ్బంది ఆమె ఆధార్ కార్డును వెతికి పట్టుకొని దానిలోని కులాన్ని తెలియచేయాల్సి వచ్చిందన్నారు. దేశానికి కీర్తికిరీటంగా నిలిచిన ఆమెను కులం కళ్లతో వెతకడం దారుణం.

అసోంలోని నాగోల్‌జిల్లా థింక్ పట్టణానికి సమీపంలోని కందులిమరి గ్రామంలో 2000 జనవరి 9న రొంజిత్‌దాస్, జనాలిదాస్ అనే రైతు దంపతులకు జన్మించింది.థింగ్ పబ్లిక్ స్కూల్లో చదివేటప్పుడు బాలురతోకలసి ఆమె ఫుట్‌బాల్ ఆడేది. అయితే జవహర్ నవోదయ విద్యాలయంలోని పీఈటీ అధ్యాపకుడు శ్యాంసూల్ హోగ్ ప్రోద్బలంతో ఆమె అథ్లెటిక్‌గా మారి పరుగుపందేల్లో పాల్గొంది. నాగోన్ స్పోర్ట్స్ అసోసియేషన్‌కు చెందిన గౌరిశంకర్‌రాయ్‌కు ఆయనే పరిచయం చేశారు. ఆయన ఆధ్వర్యంలో జిల్లా పరుగుపందెంలో పాల్గొని రెండు బంగారు పతకాలు పొందింది.అప్పుడే యువజన సంక్షేమశాఖ డైరెక్టర్ గా ఉన్న నిపిన్‌దాస్ ఆమెలో వేగాన్ని గుర్తించి గౌహతిలో శిక్షణకు రమ్మన్నారు. ఆమె తల్లిదండ్రులు కూడా అందుకు సమ్మతించారు. దీంతో ఆమె సరుజజాయ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో చేరి శిక్షణ పొందింది.

హిమ సాధించిన విజయంతో పరుగుల రాణి పీటీ ఉష 1980నాటి పరిస్థితులను గుర్తుతెచ్చుకున్నారు. అప్పటిలో అంతర్జాతీయ పోటీలకు వెళితే అమెరికా, రష్యా, బ్రిటన్ క్రీడాకారులు భారతీయులను చూసి నవ్వేవారని కాని ఇప్పుడు ఆ పరిస్థితిని హిమదాస్ సరిచేసిందన్నారు. 1990లో అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏఎఫ్ఐ) యాజమాన్యం క్రీడాకారులపై దృష్టి పెట్టిందని మరీ ముఖ్యంగా లలిత్ భానోట్, వాల్సన్, అదిల్ సుమారవాల వచ్చిన తర్వాత పరిస్థితి మారిందని క్రీడాకారుల వేదన అర్థం చేసుకుంటున్నారని పీటీ ఉష అన్నారు. ప్రభుత్వం క్రీడాకారుల వ్యధలను గుర్తించాలని,వారిని ఆర్థికంగా ఆదుకోవాలని లేదా బ్యాంకు రుణాలు అందచేయాలని ఆమె కోరుతున్నారు. వారిపై కుటుంబ బాధ్యత ఉంటుందని దీంతో ఆర్థిక ఒత్తిడులతో వారు సతమత మవుతున్నారని ఉష ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని కష్టనష్టాల మధ్య బంగారు పతకం తీసుకువస్తే కార్పొరేట్ జాతీయమీడియా ఆమెకు ఇంగ్లీషురాదంటూ మాట్లాడటం విచారకరం..

కాలమ్

శరీరాన్ని మైదాపిండి క్రమంగా... చంపే స్తుందని తెలుసా...?

చపాతి, దోశ, పరోట, రోటి, తందూరీ, ఇలా అన్నింటి లోనూ... ఎక్కువగా.. ఉండే పిండి పదార్థం ఏ దైనా ఉందంటే అది మైదానే. మైదా వాడితే పదార్థాలు చూడడానికి ఆకర్షణీయంగానూ, తినడానికి రుచిగానూ ఉంటాయి. దీంతో ఇక అంతా ఆ హోటల్‌లో పలానాది.. తింటే చాలా.. బావుందని చెబుతుంటారు. కాని మైదా పండి వాడడం మూలాన వచ్చే నష్టాలు తెలిస్తే మళ్లీ జన్మలో వాటి జోలికి వెళ్లరు. మైదాలో విషపూరిత రసాయనాలు.. మిల్లులో బాగా పాలిష్ చేయబడిన గోధుమ పిండి...

పసుపు రంగులో ఉండే గోధుమ పిండి " Azodicarbonamide, Chlorine gas, మరియు Benzoyl peroxide అనే రసాయనాలను ఉపయోగించి తెల్లగా చేస్తారు. బెంజాయిల్ పెరాక్సైడ్ వాడుక చైనా ఐరోపా దేశాల్లో నిషేధించబడినది... మైదాలోAlloxan అనే విష పూరితమైన రసాయనం ఉంటుంది. అందువల్ల మైదా పిండి ముట్టు కోవడానికి మెత్తగాను, చూడటానికి తెల్లగానూ ఉంటుంది. గోధుమ పిండి తో పొల్చితే.. సగం లేదా మూడో వంతు ధరకే లభించే మైదాను ఇప్పుడు అన్ని బేకరీ, హోటల్ ఫుడ్స్ లో ఇష్టా రీతిన వాడేస్తున్నారు..

మైదా తింటే ఆరోగ్యం ఇలా... దెబ్బ తింటుంది.. మనం తిన్న ఆహారం జీర్ణం కావాలంటే అందులో తప్పనిసరిగా పీచు పదార్థం ఎంతో కొంత ఉండాలి. అది మైదాలో జీరో.

కాబట్టి దానిని జీర్ణం చేయాలంటే మన జీర్ణాశయం అష్టకష్టాలు పడాలి. ఈ ప్రమాదంతో పేగుల్లో పుళ్లు సైతం ఏర్పడతాయి. అవి తీవ్రమైన ఇన్ఫెక్షన్లుగా మారితే కడుపులో తీవ్రమైన ప్రాణాంతక వ్యాధులకూ దారి తీస్తాయి. సినిమా పోస్టర్లను అంటించడానికి మైదా పిండినే ఎందుకు ఉపయోగిస్తారంటే అది గోడకు అంత పర్ఫెక్టుగా అంటుకుపోతుంది. ఆ పిండితో చేసిన పదార్థాలు జీర్ణంకాక మన పేగులకూ అలాగే అతుక్కుపోతాయి.

దీంతో పేగుల్లో క్రిములు ఉత్పత్తి అవుతాయి. అవి ఇన్ఫక్షన్లను కలిగిస్తాయి. దీర్ఘకాలంలో క్యాన్సర్ వంటి రోగాలకూ దారితీస్తాయి. కిడ్నిలో రాళ్లు ఏర్పడతాయి. గుండెజబ్బులు వచ్చే అవకాశం ఉంటుంది. మహిళలు బ్రెస్ట్ సంబంధిత సమస్యలు ఎదుర్కొంటారు. కేవలం పిండి పదార్థం మాత్రమే ఉండే మైదాతో పొట్ట వస్తుంది.

ఇక ప్రొటీన్లు చాలా నామ మాత్రంగా ఉంటాయి. మైదాలో glycamic index చాలా ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల ఒంట్లో బ్లడ్ ఘగర్, లెవల్స్ అమాంతం పెరిగే ప్రమాదం ఉంది. రోజా మైదాతో చేసిన ఫుడ్స్ తీసుకుంటుంటే ఘగర్ వచ్చేందుకు ఆస్కారమిచ్చినట్టే.

స్వలాభం కోసం కష్టమర్ల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి వారికి తగిన శాస్తి జరగాలంటే మనం తినడం తగ్గిస్తే సరిపోతుంది.

ఆరోగ్య స్పృహతో వ్యవహరిస్తే చాలు ఆ ఫుడ్స్ తినాలనిపించదు.

కావాలంటే ట్రై చేసి చూడండి...

వారిపైనే బీజేపీ ఆశలు

- సినీనటులు, క్రీడాకారులకు పార్టీ ఆహ్వానం
- విజయమే లక్ష్యంగా కాషాయ పార్టీ కసరత్తు
- పోటీలో అక్షయ్ కుమార్, అనుపమ్ ఖేర్, నానా పాటేకర్?

న్యూఢిల్లీ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న దృఢ సంకల్పంతో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సినిమా, క్రీడా రంగ తారలను ఎన్నికల్లో తమ పార్టీ తరపున నిలబెట్టేలా పావులు కరువుతోంది. ఓటర్లను ఆకర్షించేందుకు బాలీవుడ్ ప్రముఖ నటులు అక్షయ్ కుమార్, అనుపమ్ ఖేర్, నానా పాటేకర్ వంటి వారితో పాటు యువ ఎంట్రప్రెన్యూరర్లు, పద్మ అవార్డు గ్రహీతలు, క్రీడా దిగ్గజాలు, ఇతరత్రా సెలబ్రిటీలను తమ పార్టీ తరపున పోటీలో నిలబెట్టాలని యత్నిస్తోంది. 2014లో విజయ సాధించిన బీజేపీ ఈసారి దానికి మించి మెజారిటీని సాధించాలని కసరత్తు చేస్తోంది. ఈ విషయాలను పార్టీకి చెందిన ఇద్దరు నేతలు వెల్లడించారు. వారు మాట్లాడుతూ బీజేపీ గతంలో అడుగు పెట్టలేకపోయినా క్షేత్రాల్లోకి ప్రవేశించడమే కాకుండా సినీచ క్రీడా దిగ్గజాలను పోటీలో నిలబెట్టి ఆయా ప్రాంతాల్లో పాగా వేయాలని యోచిస్తోందన్నారు. సెలబ్రిటీల సహాయంలో పార్టీ బలహీనంగా ఉన్న క్షేత్రాల్లో సత్తా చాటాలని ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. కాగా, ఎన్నికలలో కీలకమైన ఉత్తరప్రదేశ్, బీహార్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాలతో పాటు ఉత్తరాది, పశ్చిమ రాష్ట్రాలు మధ్యభారతంలో తమ పట్టు సడలకుండా జాగ్రత్తలు తీసుకోవడమే కాకుండా సాధ్యమైన మేరకు పార్టీని మరింత బలోపేతం చేసుకునేందుకు బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. ఉత్తర, పశ్చిమ, మధ్యభారతంతో కలిపి మొత్తం 282 స్థానాలకుగాను 232 స్థానాలను బీజేపీ 2014 లో దక్కించుకుంది. 30 ఏళ్ల తర్వాత లోక్‌సభలో మెజారిటీని సాధించుకోగలిగింది. మనోజ్ తివారీ, బాబుల్ సుప్రీయో వంటి గాయకులతో పాటు ప్రముఖ నటులు పరేష్ రావల్, కిరణ్‌ఖేర్, ఒలింపిక్స్‌లో షూటింగ్‌లో పతకం సాధించిన రాజ్యవర్ధన్ సింగ్ రాథోర్, కాలమిస్టు ప్రతాప్ సింహా, ఆర్మీ చీఫ్ వీకే సింగ్, కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి ఆర్‌కే సింగ్, ముంబై పోలీస్ మాజీ కమిషనర్ సత్యపాల్ సింగ్, మాజీ బ్యూరోక్రాట్ ఉదిత్ రాజ్ వంటివారు 2014 ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీచేసి గెలిచారని గోప్యత కోరిన బీజేపీ నాయకులు తెలిపారు. 2014లో ఈ ప్రయోగం ఫలించడంతో మరోసారి సినిమా, క్రీడా తారలతో పాటు ఇతరత్రా సెలబ్రిటీలపై బీజేపీ దృష్టిపెట్టినట్టు వెల్లడించారు. ఇలాంటి అభ్యర్థుల వల్ల పార్టీ వర్గాల్లో ఉత్సాహం పెరుగుతుందన్నారు. బీజేపీ ఎన్నికల ప్రచారంలో కొత్తవారు చాలా మంది కనిపించనున్నట్టు తెలిపారు. ఇప్పటికే ఢిల్లీ లేదా పంజాబ్ స్థానం నుంచి బాలీవుడ్ ప్రముఖ హీరో అక్షయ్ కుమార్, ఢిల్లీ నుంచి అనుపమ్ ఖేర్, మహారాష్ట్ర నుంచి నానా పాటేకర్ బీజేపీ టికెట్‌పై పోటీచేస్తారన్న ప్రచారం జరుగుతోంది. కెనడా పౌరుడైన అక్షయ్‌కుమార్ ఎన్నికల్లో పోటీచేయాలంటే భారత పౌరసత్వాన్ని పొందాల్సి ఉంటుంది. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న అక్షయ్ కుమార్ దీనిపై ఎలా స్పందిస్తారో వేచిచూడాలి. అనుపమ్ ఖేర్ స్పందిస్తూ ఆరునెలల పాటు ప్రయాణాలతో బిజీగా ఉంటాను' అని అన్నారు. నానా పాటేకర్ మాత్రం స్పందించేందుకు నిరాకరించారు. బీజేపీ ఇద్దరు నేతల్లో ఒకరు మాట్లాడుతూ ఢిల్లీలో, ఇతర రాష్ట్రాల్లో జరిగిన అంతర్గత సమావేశాల్లో వీరి పేర్లు వినిపించాయి అని అన్నారు. ఇదిలావుండగా, ఇతర పార్టీలు సైతం పలు రంగాల దిగ్గజాలను ఆకర్షించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్టు తెలుస్తోంది. 1984లో బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్ కాంగ్రెస్ టికెట్‌పై అలహాబాద్ నుంచి పోటీచేశారు. అయితే ఆయన రాజకీయ ప్రస్తావం ఎక్కువకాలం సాగలేదు. ఇటీవల సీనియర్ నటుడు గోవిందా, భారత క్రికెట్ టీం మాజీ కెప్టెన్ అజారుద్దీన్ ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చి సీనియర్ ఫెల్లో నీలంజన్ సర్కార్ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచినప్పటికీ వారి నుంచి పార్టీ అధినాయకత్వానికి ఎలాంటి ముప్పు ఉండదు కాబట్టే సెటబ్రిటీలకు టికెట్లు ఇస్తుంటారు అని అన్నారు. ఆ సెలబ్రిటీ పార్టీ మనిషి కాకపోవడం, మరో వైపు వారికుండే ప్రజాకర్షణతో పార్టీకే లాభం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం

రాజధాని వార్తలు అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని ఆర్టీజీ కేంద్రం తెలిపింది. ఈనెల 21 వరకు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లపై అధిక ప్రభావం ఉంటుందని వెల్లడించింది. ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, కర్నూలు జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. దీంతో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల ఉద్ధృతి ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేసింది. గంటకు 45 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లొద్దని ఆర్టీజీ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది.

పర్యావరణ వేత్త శ్రీమన్నారాయణ మృతి

రాజధాని వార్తలు, అమరావతి : ప్రముఖ పర్యావరణవేత్త పండలనేని శ్రీమన్నారాయణ (74) మంగళవారం ఉదయం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కన్ను మూశారు. కొంతకాలంగా ఆయన కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. శ్రీమన్నారాయణ స్వస్థలం కృష్ణాజిల్లా ఉయ్యూరులోని మంటాడ. రాజధాని పేరుతో టీడీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రకృతి విధ్వంసానికి వ్యతిరేకంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో శ్రీమన్నారాయణ పోరాడుతూ వచ్చారు. ఆయన పోరాటానికి మద్దతుగా పర్యావరణ పరిరక్షణ చేపట్టాలని, అందుకోసం నిపుణులతో కూడిన కమిటీని నియామకం చేయాలని ప్రభుత్వానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించింది. ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ పేరుతో రైతుల నుంచి దౌర్జన్యంగా భూములు లాక్కుంటున్న వైనంపై రైతుల తరపున కోర్టులను ఆశ్రయించారు. మంగళవారం సాయంత్రం విజయవాడలో జరిగిన అంత్య క్రియల్లో రాజధానిరైతులు, బంధు,మిత్రులు పాల్గొన్నారు.

రాజధాని క్లాసిఫైడ్స్

నివాస ప్లాట్లు

నవులూరు
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :9440662699

రాయపూడి
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

ఇతరములు

వెంకటపాలెం
సాయిలాస్య రియల్‌ఎస్టేట్ & ఫైనాన్స్ కన్సెల్టెన్సీ, గాదె నాగేశ్వరరావు
ఫోన్ : 951515393

మందడం
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

వెలగపూడి
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

రాయపూడి
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

రాయపూడి
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

రాయపూడి
రియల్‌ఎస్టేట్ క్రయ,విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 9848442436

షాప్స్

తుళ్ళూరు
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

రాయపూడి
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

తుళ్ళూరు
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

తుళ్ళూరు
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

తుళ్ళూరు
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

రాయపూడి
భాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

తుళ్ళూరు
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

హస్పటల్స్

విజయవాడ
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

విజయవాడ
ఇంధిరారావు మెడికేర్ (సెంటర్)
ఫోన్ : 9440421580

విజయవాడ
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

విజయవాడ
అప్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

విజయవాడ
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విశాఖపట్నం
చింతలూరు ఆయుర్వేద
డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

వాణిజ్య ప్లాట్లు

నవులూరు
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

ఐనవోలు
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

విద్యా సంస్థలు

ఐనవోలు
విఐటీ-ఏపీ యూనివర్శిటీ
ఫోన్ :0863 2370444

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్శిటీ
ఫోన్ :0863 2343000

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

- మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి 9493170689

రాజ్యసభలో మరో 5 భాషలు

న్యూఢిల్లీ : దేశంలో వివిధ ప్రాంతాల నుంచి రాజ్యసభకు ఎన్నికైన ఎంపీల్లో కొందరు హిందీ - ఇంగ్లిష్ మాట్లాడలేనివారుంటారు. వారి కోసం ఆయా భాషల నుంచి అనువాద సౌకర్యం ఇప్పటికే ఉంది. ఇలా 17 భారతీయ భాషలకు అనువాద సౌకర్యం ఉంది. తాజాగా మరో అయిదు భాషలకు ఆ సౌకర్యం కల్పించారు. ఈ మేరకు రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు బుధవారం ప్రకటించారు. అంటే.. రాజ్యసభలో ఇక నుండి 22 భారతీయ భాషలలో మాట్లాడొచ్చన్నమాట. ఇంతకుముందు అస్సామీ - బెంగాలీ - గుజరాతీ - హిందీ - కన్నడ - మలయాళం - మరాఠీ - ఒరియా - పంజాబీ - తమిళ్ - తెలుగు - ఉర్దూ భాషలకు ఈ సౌకర్యం ఉంది. ఇకనుండి డోగ్రి - కశ్మీరి - కొంకణి - సంతాలి - సింధి భాషలకు కూడా అనువాద అవకాశం కల్పించారు. అంటే ఆయా భాషలకు చెందిన ఎంపీలు తమ సొంత భాషల్లో మాట్లాడొచ్చు.అయితే సభ్యులెవరైనా సొంత భాషలో మాట్లాడాలంటే తొలుత సెక్రటేరియట్ లోని ఇంటర్ ప్రెటర్ కు నోటీసును ఇవ్వాలి. అప్పుడు వారికి ట్రాన్సలేషన్ సౌకర్యం కల్పిస్తారు. అయితే.. కొత్తగా అవకాశం కల్పించిన అయిదు భాషల్లో మొదట్లో కొన్ని తప్పులు జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. సొంత భాషల్లో మాట్లాడేవారి వేగాన్ని అందుకోలేక అనువాదంలో లోపాలు జరగొచ్చని చెబుతున్నారు. కాగా ఈ లేటెస్ట్ అప్ డేట్ పై బీజేపీ నేత సుబ్రమణియం స్వామి మాట్లాడుతూ.. సంస్కృభాషను కూడా ఈ లిస్టులో చేర్చాలని కోరారు.

వర్షాకాలం... హ్యాపీగా ఉండాలంటే..

వర్షంలో తడవడానికి పిల్లలు చాలా ఇష్టపడతారు.వర్షంలో తడవడం వల్ల వచ్చే వ్యాధుల గురించి వారికి అవగాహన కల్పించాలి. స్కూలు నుంచి వచ్చేట్పడు లేదంటే వెళ్లేటప్పడు వర్షంలో తడవకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.వారిని పాడిదుస్తుల్లో, వెచ్చగా ఉండేట్లు చేస్తే, తుమ్ములు, జలుబు, జ్వరాల బారిన పడకుండా ఉంటారు.



కొత్తనీరు...కొత్తజబ్బులు

కాలం దొర్లుతూనే ఉంటుంది. రుతువులు మారుతూనే ఉంటాయి. అందుకు తగ్గట్టుగా మనిషి తన ఆరోగ్యాన్ని తాను కాపాడుకోవాలి. ప్రత్యేకించి ఇది వానాకాలంలో మరింత అవసరం. వానలతో పాటు వచ్చే కొత్త నీరు కొత్త జబ్బులనూ మోసుకొస్తుంది. దీనికి తోడు తెగని తేమ వాతావరణం ఈ రోగాలను మరింత పెంచుతుంది. బ్యాక్టీరియా, వైరస్‌లూ తొందరగా ప్రబలే కాలమూ ఇదే. వీటివల్లే ఎక్కడ లేని ఇన్ఫెక్షన్లూ చుట్టుముట్టేస్తాయి. వీటన్నింటినీ ఎదుర్కోవాలంటే అందుకు తగ్గట్టుగా రోగ నిరోధక శక్తిని బాగా పెంచుకోవాలి. ఇందుకోసం అవసరమైతే వైద్య నిపుణులు సలహాలూ తీసుకోవాలి.

గతం గుర్తుచేసుకోండి

ఒక్కసారి గత వానాకాలాన్ని గుర్తు చేసుకోండి.అనారోగ్యంతో ఎంతగా ఇబ్బంది పడ్డారు గుర్తుకొచ్చిందా? ఈ ఏడాది అలాంటి పరిస్థితి రాకుండా మీ శరీరాన్ని రోగాలపై పోరాటానికి సిద్ధం చేయండి. మలేరియా,కలరా, డయేరియా, గ్యాస్ట్రోఎంటరైటిస్, ఫ్లూ లాంటి నీళ్ళతో పాటు వచ్చే పలు వైరస్‌లు, వ్యాధులు బారినపడకుండా మిమ్మల్ని మీరు సమాయత్తపర్చుకోండి.

రక్షణ సిద్ధమేనా...

వానాకాలంలో అనారోగ్య సమస్యలు రావడమనేది ఏటా జరిగేదే. అయినా ప్రాణాంతక జబ్బులు బారి నుంచి మనం బయటపడలేకపోతున్నాం. ఇందుకు కారణం సరైనా అవగాహన లేకపోవడమే. వానలు మరింత పటిష్టపర్చుకోండి. ఇందుకోసం ఈ కాలంలో ఏం తినాలి , ఏం తినకూడదు లాంటి విషయాలను పూర్తిగా తెలుసుకోండి. ఆచరించండి. దీనిమీద దృష్టిపెట్టడానికి సరైనా సమయమూ ఇదే.

నిల్వ ముక్కలు

చాలా మంది పండ్లు అయినా, కూరగాయలు అయినా తొక్క తీసి లేదా ముక్కలు చేసి తర్వాత వండుదాంలే, తర్వాత తిందాంలేం అని పక్కనపెట్టి ఉంచుతారు. ఈ కాలంలో అస్సలు ఇలా చేయవద్దు. తొక్కతీసి ఉంచిన, ముక్కలు చేసిన కూరగాయలపై ఈగలు వాలతాయి. వీటితోపాటు చాలా రకాల వైరస్‌లూ వీటిమీద చేరిపోతాయి. దీంతో ఇన్ఫెక్షన్లూ, ప్రాణాంతక జబ్బులూ శరీరంలోకి వచ్చేస్తాయి. అందుకే కట్ చేసి వెంటనే తినేయాలి.లేదా వండుకోవాలి.

అల్లం -పసుపు టీ

రోగ నిరోధక వ్యవస్థను పట్టిష్టం చేయడంలో దీనిని మించింది లేదు. అల్లం, పసుపు రెండింటిలోనూ యాంటీసెప్టిక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎక్కువే. రోగాలకు దూరంగా ఉండాలంటే ఇవి తప్పనిసరి.

సీజన్ ఫ్రూట్స్

ఈ కాలంలో వచ్చే పండ్లనూ బాగా తినాలి. ఆస్కార్బిక్ యాసిడ్ (విటమిన్ సీ, రెటినాల్ ఎక్కువగా ఉండే సీజనల్ ఫ్రూట్స్ రోగనిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. తాజా బొప్పాయి, పీచ్, పియర్స్, అరటిపండ్లు మీ శక్తిని రెట్టింపు చేస్తాయి. ఈ ఆహారం తీసుకోవడంతో పాటు వ్యాయామమూ బాగా చేయాలి. ఈ కాలంలో జిమ్‌కెళ్ళడం, మంచి గాలి కోసం పార్క్‌లకి వెళ్ళడం వాతావరణం రీత్యా ఒక సవాలే. ఎక్కడ చూసినా బురద, ట్రాఫిక్ జామ్‌లు ఇబ్బంది పెట్టేస్తాయి. అలాగని వర్కౌట్లు మానేయవద్దు. ఇంట్లోనే నేలమీద శుభ్రమైన గుడ్డ పరచుకుని ఆసనాలు వేసేయండి. సొంత గార్డెన్‌లో వ్యాయామం చేయండి. ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటే చినుకు వేళ మట్టి వాసన పీలుస్తూ కప్పు వేడిదేడి కాఫీ లాగించేస్తూ మీకిష్టమైన విధంగా ఈ కాలాన్ని ఎంజాయ్ చేసేయవచ్చు....! మరి ఇంటి కిటికీలో నుంచి వాన జల్లును ఆస్వాదిస్తారా? లేక ఆసుపత్రి బెడ్ మీద పడి ఆపసోపాలు పడతారా....మీరే నిర్ణయించుకోండి

వర్షాకాలం ఫ్యాషన్ టిప్స్

- వర్షాకాలంలో లాంగ్ డ్రస్‌లు వేసుకుంటే అవి వెంటనే బురద పట్టి పాడవుతాయి. వీటికి బదులు షార్ట్స్ వేసుకుంటే అవి పాడయ్యే అవకాశం ఉండదు.
- పార్టీల సమయంలో టీ షర్ట్స్ ధరించడం కొందరికి చాలా కష్టంగా అనిపిస్తుంది. దీని గురించి మీరు ఇబ్బంది పడాల్సిన అవసరం ఏ మాత్రం లేదు. వర్షంలో తడిచి ముద్దయ్యే మిగిలిన క్లాత్‌ల కాన్నాటీ-షర్ట్స్ మేలు.
- చేతులు లేని టీ షర్ట్ వేసుకుంటే దీంతో పాటు కోటు కూడా ధరించండి. ఇది మీకు స్టైలిష్ లుక్‌ను ఇస్తుంది. దీంతో మీరు స్మార్ట్‌గా కన్పిస్తారు.
- మీకు మనస్సులో సూట్ వేసుకోవాలని ఉంటుంది. కానీ వర్షం పడుతుందని టెన్షన్ ఉంటుంది. అయితే మీరు సూట్‌తో పాటు లెగ్గింగ్ ధరించండి. ఒకవేళ వర్షం వస్తే పైకి మడవడానికి తేలికగా ఉంటుంది.
- వర్షాకాలంలో లెదర్ చెప్పులువేసుకుంటే అవి వెంటనే తెగిపోతాయి. ఈ కాలంలో రంగు రంగుల్లో ఉన్నప్లాస్టిక్ చెప్పులు అయితే మీ ఫ్యాషన్‌ను మరింతగా ఇనుమడింపజేస్తాయి. ఎందుకంటే ఇవి ఎంత తడిచినా వాటి రంగును కోల్పోవు.
- వర్షాకాలంలో ఇలాంటివి ఎంచుకుంటే వెంటనే ఆరిపోతాయి. ఎందుకంటే వానాకాలంలో దుస్తులుత్వరగా పొడారక మిమ్మల్ని ఇబ్బంది పెడతాయి. అందుకని జీన్స్ కాకుండా కాటన్ ఫ్యాంట్లు. సిల్క్ ప్లాజో స్కర్ట్ వంటివి ధరించండి.

కాలం ఏదైనా సరే ఆడవారు అందంగా రెడీ అవ్వాలనుకుంటారు. మరి ఫంక్షన్స్ సమయంలో ఇంక చెప్పనవసరం లేదు. వీరికి వర్షాకాలంలో పార్టీలకి, బయటకు వెళ్తున్నప్పుడు వేసుకుననే దుస్తులను ఎంచుకోవడం అనేది చాలా పేద్దసమస్య, ఎందుకంటే ఒకవేళ వర్షం పడితే డ్రస్ పాడవుతుందన్న టెన్షన్ ఇబ్బందిపడుతుంది. మరి ఇలాంటి సమయంలో ఎలాంటి దుస్తులు ఎన్నుకోవాలో చుద్దామా..!

'రాజధాని వార్తలు' దినపత్రిక ప్రారంభ శుభాకాంక్షలు
అమరావతి వెల్ఫేర్ కౌన్సిల్ (ఎ.డబ్ల్యు.సి)
76809 94755, 88861 11881,
FB:amaravathiwelfarecouncil

గూగుల్ గుండె గుభేల్...

వాషింగ్టన్ : మోస్ట్ పాపులర్ ఇంటర్నెట్ సెర్చ్ ఇంజిన్ గూగుల్ కు యురోపియన్ యూనియన్ భారీ జరిమానా విధించింది . ఏడేళ్లుగా గూగుల్ పై పదుల సంఖ్యలో కంపెనీలు ఫిర్యాదులు చేస్తూ వచ్చాయి. సెర్చ్ లో తన షాపింగ్ సర్వీస్లనే ప్రమోట్ చేసి.. ప్రత్యర్థి కంపెనీల డీమోట్ చేసిందన్న ఆరోపణలు గూగుల్‌పై ఉన్నాయి. దీనిపై విచారణ జరిపిన ఈయూ యాంటీట్రస్ట్ విభాగం.. గూగుల్ కు 242 కోట్ల యూరోల (సుమారు రూ.17570 కోట్లు) గత ఏడాది జరిమానా విధించింది. దీనికి కొనసాగింపుగా తాజాగా మరో సంచలన తీర్పు వెలువడింది. గూగుల్ కంపెనీకి 4.34 బిలియన్ యురీరోపియన్ డాలర్ల ఫైన్‌ను యూరోపియన్ యూనియన్ విధించింది.

మొబైల్ ఫోన్ ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో తమ మార్కెట్‌ను ఎదగనీయకుండా చేస్తుందని యూరోపియన్ కమిషన్ తెలిపింది. అమెరికాకు చెందిన గూగుల్ సంస్థ.. స్మార్ట్ ఫోన్ మ్యానుఫ్యాక్చరర్స్ ముందుగానే గూగుల్స్ సెర్చ్ – బ్రౌజర్ యాప్ డివైస్‌లను తమ ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్స్ లో తప్పనిసరిగా ఉంచాలని – లేకపోతే తాము గూగుల్ ప్లే ఆన్ లైన్ స్టోర్ – స్ట్రీమింగ్ సర్వీస్ ను అనుమతించమని చెప్పడాన్ని తప్పబట్టింది. ఆండ్రాయిడ్ ఉపయోగించే విధానంలో గూగుల్ 3రకాలైన అనైతిక చర్యలకు పాల్పడినట్లు తెలిపింది. కొత్త ఆవిష్కరణలను కూడా గూగుల్ అడ్డుకుంటుందని యూరోపియన్ యాంటి ట్రస్ట్ రూల్స్ ప్రకారం ఇది చట్టవిరుద్ధం అని తెలిపింది. గూగుల్ అనైతిక చర్యలకు పాల్పడుతుందని అందుకే ఫైన్ విధించినట్లు యూరోపియన్ కమిషన్ తెలిపింది.యురోపియన్ యూనియన్ ట్విటర్ అకౌంట్ లోనూ

34 వేల కోట్ల ఫైన్..

గూగుల్ కు జరిమానా విధించిన విషయాన్ని వెల్లడించింది. ఎంతో ముఖ్యమైన మొబైల్ రంగంలో యురోపియన్ యూనియన్ వాసులకు మెరుగైన లబ్ధి చేకూరకుండా గూగుల్ అడ్డుకున్నదని ఈయూ ఆరోపించింది. ఆండ్రాయిడ్ డివైస్‌ల్లో ట్రాఫిక్ అంతా గూగుల్ సెర్చ్ ఇంజిన్‌కు వెళ్లేలా ఆండ్రాయిడ్ డివైస్ తయారీదారులు – నెట్ వర్క్ ఆపరేటర్లపై మూడు రకాల నియంత్రణలను గూగుల్ అక్రమంగా విధించింది. ఇలా సెర్చ్ ఇంజిన్ తమ టాప్ ప్లేస్ ను నిలబెట్టుకోవడానికి ఆండ్రాయిడ్ను ఓ వేదికగా మార్చుకుంది.దీనివల్ల ప్రత్యర్థులకు పోటీ పడే అవకాశాన్ని గూగుల్ లేకుండా చేసింది అని ఈయూ కాంపిటిషన్ కమిషనర్ మార్ గ్రెత్ వెస్టాగర్ అన్నారు. 2017లోనూ ఆన్ లైన్ షాపింగ్ కంపారిజన్ విషయంలో గూగుల్ కు దాదాపు రూ.17 వేల కోట్ల జరిమానాను ఈయూ విధించింది. ఇప్పుడు దానికి రెట్టింపు జరిమానా వేయడం విశేషం. మూడేళ్లపాటు గూగుల్ మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్ పై విచారణ జరిపి ఈ జరిమానా విధించారు.

రాయపూడి-అమరావతిలో అఖిల భారత సర్వీస్ అధికారుల కోసం కడుతున్న నివాస గృహాల సముదాయం

రేపు ఏపీ వ్యాప్తంగా నిరసనలకు రఘువీరారెడ్డి పిలుపు

రాజధాని ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా అంశంపై లోక్‌సభలో రేపు అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగనున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు నిర్వహించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు, ప్రజాస్వామ్యవాద్నలకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీల అమలు విషయంలో మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలు, నగర కేంద్రాల్లో 'మానవహారం' ద్వారా కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలియజేయాలని అన్నారు.

రచయితలకు ఆహ్వానం
మీ రచనలను పంపించవలసిన చిరునామా
rajadhanivartalu1@email.com

ఫోర్బ్స్ నెం. 1 సంపాదనపరుడు జాన్సన్

హాలీవుడ్ : ద్వానే డగ్లస్ జాన్సన్... ఇపుడు హాలీవుడ్‌లో వార్తల్లోకి వచ్చాడు. కేవలం నటన ఆధారంగా వచ్చిన ఆదాయాల ప్రకారం ఫోర్బ్స్ తయారుచేసిన జాబితాలో ఇతను నెం.1 గా నిలిచాడు. 850 కోట్లు కేవలం గత జూన్ నుంచి ఈ ఏడాది జూన్ మధ్య సంపాదించాడు. అత్యధికంగా సంపాదించిన సెలబ్రిటీలతో పోర్బ్స్ విడుదల చేసిన లిస్టులో జాన్సన్ ఐదో స్థానంలో ఉన్నా కేవలం నటన ద్వారా మాత్రమే వచ్చిన ఆదాయం పరంగా చూసినపుడు జాన్సన్ నెం.1 నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచారు. అంతకు మునుపటి ఏడాదితో పోలిస్తే ఈసారి అతని ఆదాయం రెట్టింపయ్యింది.ఈస్థాయిలో అతని ఆదాయం పెరగడానికి కారణం గత ఏడాది విడుదల అయిన బ్లాక్ బస్టర్ మూవీ జుమాంజి..వెల్ కం టు ది జంగిల్ స సృష్టించిన సంచలనాలే. ఆ సినిమా అరుదైన రికార్డలను స సృష్టించడంతో పాటు ద్వానే జాన్సన్ కు కోట్లు కురిపించింది. ప్రస్తుతం అతను స్కై స్క్రేపర్ సినిమాలో నటిస్తున్నాడు. దీనిపై ఆశ్చర్యానందాలతో స్పందించారు జాన్సన్.. ఇది అస్సలు



ఊహించలేదు. నాకు హార్వర్డ్ ఎంబీయే లేకపోయినా అనేక అపజయాలతో నాలో వ్యాపార నిపుణత చాలా పెరిగిందన్నమాట. నాకు ఒక్కరే ఒక్కరు బాస్ ఉన్నారు. అదే ప్రపంచం.. అందులో ఉన్న ప్రజలు. నేను కేవలం ఏడు డాలర్లతో జీవితం ప్రారంభించిన అతి సామాన్యుడిని. ఇపుడు ఏడాదికి 124 మిలియన్ డాలర్లు సంపాదించానంటే నాకే విస్మయంగా ఉంది. అయితే ఇంకా నా ఆకలి తీరలేదులి అని వ్యాఖ్యానించారు.

'రాజధాని వార్తలు' పేపర్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
94406 62699
76809 94755

ఎన్నికల నేపథ్యంలో

వైఎస్సార్ బయోపిక్‌లు

గెలిస్తే పట్టుదల అంటారు. ఓడిపోతే మూర్ఖత్వం అంటారు. ఈ పాదయాత్ర నా పట్టుదలో, మూర్ఖత్వమో చరిత్రనే నిర్ణయిం చుకోనీ' అనే డైలాగులతో 'యాత్ర' టీజర్ ఆకర్షించింది. సూపర్ స్టార్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'యాత్ర' సినిమా ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి జీవిత కథ ఆధారంగా రూపొందుతోంది. వచ్చే ఏడాది ఎన్నికలకు ముందు విడుదల చేయనున్నారు. ఈ సినిమాతో ప్రజల్లో వైసీపీ క్రేజ్ పెరుగుతుందని, ఎన్నికల్లో లబ్ధి చేకూరుతుందని వైసీపీ భావిస్తోంది. రాజశేఖరరెడ్డి, పాదయాత్ర ద్వారా పార్టీని తిరిగి రాష్ట్రంలో గద్దెనెక్కించగలిగారు.

పాదయాత్ర చుట్టూనే తిరిగే ఈ సినిమాలో ఇందులో వైఎస్ పాత్రధారి మమ్ముట్టి కాంగ్రెస్ కండువా వేసుకుని కనిపిస్తారు. ఇందులో ఏ రకంగా చూసినా వైఎస్-కాంగ్రెస్ మాత్రమే కనిపిస్తున్నాయి. కాబట్టి వైసీపీకి వచ్చే లాభం ఏకోశానా కనిపించడం లేదు. వైసీపీకి ఇది ఇబ్బందికరంగా పరిణమించింది. దీంతో ఈ సినిమా విషయంలో ఎలా 'ప్రమోషన్' చేసుకోవాలనే దానిపై వైసీపీ నేతలు మల్లగుల్లాలు పడుతున్నారు.

వైఎస్ మృతిపై తమిళంలో మరో సినిమా రూపొందుతోంది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రయాణం చేస్తున్న హెలికాప్టర్ ప్రమాదంలో చిక్కుకుని అటవీ ప్రాంతంలో కూలిపోతుంది. నేలకొరిగిన హెలికాప్టర్‌ను, ముఖ్యమంత్రిని వెతికేందుకు సైనికులు రంగంలోకి దిగుతారు. ఆ ప్రాంతం ప్రజల సహకారంతో అటవీప్రాంతం మొత్తం సైనికులు జల్లెడ పడుతుంటారు. అయితే ఆ అడవిలో వేటకుక్కలు అధికంగా ఉండడంతో వాటిని పట్టుకునేందుకు హీరో కృష్ణ సహకారం తీసుకుంటారు. ఆ తరువాత ఏం జరిగిందనేది మిగిలిన కథ ..

కోలీవుడ్ యంగ్‌హీరో కృష్ణ, తెలుగమ్మాయి బిందుమాధవి జంటగా నటిస్తున్న ఆ చిత్రమే 'కళుగు 2'. కృష్ణ కెరీర్‌లో మైలురాయిగా చెప్పుకునే 'కళుగు' చిత్రానికి సీక్వెల్ ఇది. సత్యశివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి యువన్ సంగీతం, గోపిక కృష్ణ సినిమాటోగ్రఫి అందిస్తున్నారు. మూనార్ అటవీ ప్రాంతాల్లో చిత్రీకరణ జరుపుతున్నారు.

శ్రీదేవికి జాహ్నవి నివాళి

నేడు విడుదల వుతున్న ధడక్ సినిమా ప్రారంభంలో హీరోయిన్ జాన్వికపూర్ తన తల్లి శ్రీదేవికి ప్రత్యేక నివాళి అర్పిస్తూ రాసిన మాటలను సినిమా ప్రారంభంలో ప్రదర్శిస్తారు. నా హృదయం శూన్యంతో నిండిపోయింది. జీవితాంతం ఇలాంటి శూన్య మనస్సుతో గడపాలంటేనే భయం వేస్తోంది. జీవితం అమ్మతోనే పెనవేసుకు పోయింది.నేనెప్పుడు కళ్లు మూసుకున్నా ఆమె మంచిపనులే గుర్తుకు వస్తున్నాయి. అమ్మ ప్రేమ పవిత్రమైనది, అమ్మంత మంచివారు లేరు. అందుకే దేవుడు ఆమెను తీసుకెళ్లిపోయాడు..అందుకే నా మొదటి సినిమాను ఆమెకే అంకితమిస్తున్నానని ఆమె రాశారు.

ధడక్ విడుదల నేడు

ఎప్పుడెప్పుడా అని ఆశగా ఎదురు చూస్తున్న శ్రీదేవి అభిమానుల ముందుకు ధడక్ వచ్చింది. మరాఠీ సినిమా సైరత్‌కు రీమేక్ కాదని, దానికంటే ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంటుందని జాన్వి వెల్లడించింది. సైరత్‌లో కులం-మతం మధ్య కథ తిరుగుతుందని, అయితే ధడక్‌లో ఈ సినిమాను ఎంతో నీట్‌గా స్వచ్ఛమైన ప్రేమికులను చూపామని దర్శకుడు శశాంక్ ఖైతాన్ వెల్లడించారు. వీరిద్దరి కోసం రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌ను ఎంచుకున్నామని అక్కడి భవనాలు, అందాలు ప్రేక్షకుల మనస్సు దోస్తాయని చెబుతున్నారు. వాస్తవానికి ఉదయ్‌పూర్ వాసులు తమ వారసత్వానికి, వారి చరిత్రకు ఎంతో గర్విస్తుంటారని ఆయన వెల్లడించారు.

ఈ సినిమాలో నటిస్తున్న హీరో ఇశాన్ ఖట్టర్, హీరోయిన్ జాన్వికపూర్ ఇద్దరూ సినిమా నేపథ్యం నుంచి వచ్చినవారే.. జాన్వికపూర్ తల్లి ఒకనాటి అందాల నటి శ్రీదేవికాగ, తండ్రి సినిమా నిర్మాతని అందరికీ తెలిసిందే. నీలిమ అజీం రాజేష్‌కట్టర్‌లు సినిమా నటులు కావడంతో నటించ డానికి భయపడ లేదని అయితే కెమెరా ముందుకు వెళ్లినప్పుడు ఎక్సైంట్‌మెంట్‌కు గురయ్యానని హీరో ఇశాన్ తెలిపారు. మా అమ్మనన్ను ఎప్పుడూ ప్రోత్సహిస్తూ ఉండేదన్నారు. (సవతి) సోదరుడు షాహిద్ కపూర్ ఎలాంటి సలహాలు ఇవ్వనప్పటికీ నా మొదటి సినిమపై కొంచెం నెర్వస్‌గా ఫీలవుతున్నాం న్నారు. ఈ సినిమా హిట్ అయితే సంతోషిస్తానని, లేదంటే డిప్రెషన్‌కు గురవుతానంటున్నాడని షాహిద్ గురించి ఇశాన్ చెప్పుకొచ్చాడు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, APTEL 14598
Cell 9440662699, Email : rajadhanivartalu1@gmail.com